




ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

11-3-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 189

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం

**లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్... ఆస్తులు, ఆయుధ నిల్వపై వైమానిక దాడులు**

- లెబనాన్‌లో పలువురిని హతమార్చిన ఐడీఎఫ్
- బాలిస్టిక్ క్షిపణిని కుల్చేసిన సౌదీ అరేబియా
- అమెరికాతో చర్చల ప్రసక్తే లేదన్న ఇరాన్
- ఇరాన్ ప్రజల చేతుల్లోనే రాజకీయ భవిష్యత్తు
- ఇరాన్ విముక్తి ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉంది
- ఇరాన్‌లో నిరంకుశ పాలన రాజ్యమేలుతుంది
- ఇరాన్‌పై ఇంకా మా యుద్ధం కొనసాగుతుంది
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు



లెబనాన్, **ప్రభాత సూర్య :** పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతోంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్‌కు చెందిన ఐడీఎఫ్ విరుచుకుపడింది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లాకు చెందిన అల్ క్వార్డ్ అల్ హసన్ అసోసియేషన్ ఆస్తులు, ఆయుధ నిల్వ సౌకర్యాలపై వైమానిక దాడులు చేపట్టింది. హెజ్‌బొల్లా సైనిక సామర్థ్యాలను మరింత దెబ్బతియడానికి ఈ దాడులను ఐడీఎఫ్ చేసింది. ఈ మేరకు ఐడీఎఫ్ ఎక్స్ పోస్టులో పేర్కొంది.అలాగే లెబనాన్ రాజధాని బీరూట్‌లో కచ్చితమైన దాడులు జరిపినట్లు మరో ఎక్స్ పోస్టులో ఐడీఎఫ్ పేర్కొంది. ఈ దాడుల్లో లెబనాన్ కార్ప్స్‌లోని ఐదుగురు సీనియర్ కమాండర్లను హతమార్చినట్లు తెలిపింది. ‘

2లో

## త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

- పుతిన్‌తో గంటసేపు ఫోన్లో మాట్లాడిన ట్రంప్
- కీలక అంశాలపై చర్చించిన ట్రంప్, పుతిన్
- ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు కొనసాగుతోంది
- యుద్ధం ముగింపుపై ట్రంప్ విరుద్ధ ప్రకటన
- అమెరికా అన్నివిధాలా గెలించిందని వెల్లడి
- ఇరాన్ పెద్ద తప్పు చేసిందని ట్రంప్ వ్యాఖ్యలు



## ఎన్టీఆర్‌కు ఏమైంది?

- బయటకు రాకుండా ఉంటున్న జూనియర్
- సినీ ప్రముఖుల పెళ్లిళ్లకు కూడా దూరంగా తారక్
- బెంగళూరులో ఆస్పత్రి ప్రారంభోత్సవానికి హాజరు
- ముఖంలో కళ కోల్పోయిన స్థితిలో దర్శనం

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** జూనియర్ ఎన్టీఆర్ ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు? ఎక్కడికీ రావడంలేదు.. ఎవరికీ కనబడటం లేదు. ఇప్పుడు సినీ ప్రియులందరిలోనూ వ్యక్తమ వుతున్న సందేహాలివి. ఇందుకు కారణం.. కొన్నాళ్లుగా తారక్ తనలో తనే ఉండిపోతు న్నారు. జనాల్లోకి రావడమే మానేశారు. జనం గురించి పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా దేవర సినిమా విడుదలైన తర్వాత అభిమానులతో కనీసం కలవడంలేదు. వార్-2 సినిమా టైమ్ లో ఎన్టీఆర్ కోసం అభిమానులు తెగ మాట్లాడారు.

2లో

## పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలి
- ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో సూచిక బోర్డులు
- పర్యాటక శాఖ బస్సులను నిరుపయోగంగా ఉంచరాదు
- స్పెషల్ ప్యాకేజీలు, ప్రత్యామ్నాయ రూట్ల ద్వారా ఆదాయాన్ని పెంచాలి
- రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి
- పర్యాటక శాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు





## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం

2లో

# యుద్ధంతో చమురు, గ్యాస్ కొరత

- వాణిజ్య సిలిండర్ సరఫరాకు అంతరాయం
- దేశవ్యాప్తంగా ఆగిపోయిన గ్యాస్ సరఫరా..
- ఢిల్లీ, ముంబై, బెంగళూరులో మరింత తీవ్రతరం
- తెలంగాణలోనూ బంద్ దిశగా హోటళ్లు
- సంక్షోభంలో మూతపడుతున్న హోటల్ ఇండస్ట్రీ



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధ పరిణామాలను ప్రస్తుతం ప్రపంచం మొత్తం అనుభవిస్తోంది. దీని విస్తృత ప్రభావం ఇప్పటికే చాలా చోట్ల కనిపిస్తోంది. భారత్‌లో పెట్రోలియం, గ్యాస్ పరిస్థితి బాగానే ఉందని ప్రభుత్వం చెబుతోంది, కానీ వాణిజ్య సిలిండర్లు అందుబాటులో లేకపోవడం , గృహ సిలిండర్లపై తప్పనిసరి 25 రోజుల వారంటీ కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దీనిని సైడ్ ఎఫెక్ట్ లేదా పుకారు అని పిలిచినా, గ్యాస్ సిలిండర్ గిడ్డంగుల వెలుపల ఇప్పుడు ప్రజల పొడవైన క్యూలు కనిపిస్తున్నాయి.

2లో

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

- జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు
- చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్
- విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి



## మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

- హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు
- వివిధ శాఖల అధికారులతో డిప్యూటీ సిఎం భట్టి సమీక్ష

**హైదరాబాద్, ప్రభాత సూర్య ::** రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని



2లో

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

- ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



# యుద్ధంతో చమురు, గ్యాస్ కొరత

రాజధాని బెంగళూరు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరతను ఎదుర్కొంటోంది. నగరంలోని ఆహార పరిశ్రమతో పాటు, రోజూ బయట భోజనం చేసే వారు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. బెంగళూరు హోటల్స్ అసోసియేషన్ నగరం అంతటా హోటళ్ళు రేపటి నుంచి మూసివేస్తున్నట్టు ప్రకటించింది. సిలిండర్లు ప్రస్తుతం స్టాక్‌లో ఉన్నందున కొన్ని హోటళ్ళు ఈరోజు తెరిచి ఉన్నాయి. స్టాక్ అయిపోయిన తర్వాత, గ్యాస్ సరఫరా లేకపోవడం వల్ల హోటళ్ళు మూసివేస్తున్నారు. చాలా ప్రధాన హోటళ్లలో కొన్ని గంటల సరఫరా మాత్రమే మిగిలి ఉంది. రాబోయే మూడు రోజులు గ్యాస్ కొరత కొనసాగితే, ముంబైలోని 50% హోటళ్ళు మూతపడే అవకాశం ఉందని హోటల్ నిర్వాహకులు చెబుతున్నారు. ముంబైలోని డోంగ్రి ప్రాంతంలోని అన్ని హోటళ్ళు మూసివేశారు. ఢిల్లీలోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలోని గిడ్డంగిలో ఖాళీ వాణిజ్య సిలిండర్లు పడి ఉన్నాయి. గత రెండు రోజులుగా వాణిజ్య సిలిండర్ల సరఫరా లేదు. వాణిజ్య సిలిండర్లు ప్రస్తుతం రావని పై వారికి సమాచారం ఇచ్చామని ఇన్‌ఛార్జ్, మేనేజర్ చెబుతున్నారు. "డొమస్టిక్ బుకింగ్‌లు మాత్రమే సరఫరా అవుతున్నాయి. హోటల్ యజమానులు వస్తున్నారు, కానీ వద్ద సిలిండర్లు లేవు. మేము ప్రతిరోజూ 60 నుంచి 70 వాణిజ్య సిలిండర్లను సరఫరా చేసేవాళ్ళం, కానీ గత రెండు రోజులుగా స్టాక్ లేదని మేనేజర్ చెబుతున్నారు. ఖాళీ వాణిజ్య సిలిండర్లు ఇక్కడ పడి ఉన్నాయి. నిండినవి రాకపోతే అవి ఇక్కడే ఖాళీగా పడి ఉంటాయి." గ్యాస్ కొరత లక్నోలో కూడా ఉంది. గ్యాస్ ఏజెన్సీల ముందు పెద్ద ఎత్తున జనం క్యూలు కడుతున్నారు, కానీ గ్యాస్ సరఫరాలు అందడం




లేదు. కొత్త గ్యాస్ బుకింగ్‌లు ఇప్పుడు ఆగిపోయాయని ప్రజలు చెబుతున్నారు. కొంతమందికి ఒక నెల క్రితం గ్యాస్ బుకింగ్‌లు ఉన్నాయని, మరికొందరు రెండు నెలల క్రితం గ్యాస్ బుకింగ్‌లు చేశారని, ఇప్పుడు కొత్త గ్యాస్ బుకింగ్‌లు ణాజ నంబర్‌ను చూపించడం లేదని చెబుతున్నారు. చండీగఢ్‌లోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ గిడ్డంగిలో పెద్ద సంఖ్యలో వాణిజ్య గ్యాస్ సిలిండర్లు కనిపిస్తున్నాయి. సిబ్బంది చెప్పిన వివరాలు చూస్తే, గత నాలుగు రోజులుగా వాణిజ్య సిలిండర్ల సరఫరా లేదు, దీని కారణంగా వస్తున్న సిలిండర్లను ఇక్కడ ఉంచున్నారు. ఉద్యోగి సోను ప్రకారం, హోటల్, రెస్టారెంట్ యజమానులు సిలిండర్ల గురించి అడుగుతున్నారు. కానీ మా దగ్గర సిలిండర్లు అందుబాటులో లేవు. అతని ప్రకారం, దేశీయ గ్యాస్ సరఫరా కూడా సగానికి తగ్గించారు. మధ్యప్రదేశ్‌లో కూడా వాణిజ్య గ్యాస్ సిలిండర్లను నిషేధించారు. రాజధాని భోపాల్‌లోని హోటళ్ల యజమానులు వాటిని పొందలేకపోతున్నారు. నిన్న సాయంత్రం నుంచి, భోపాల్‌లోని రెస్టారెంట్లు, హోటళ్లు, దుకాణాలకు సామాగ్రి అందలేదు. పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారతీయ వంటగదిపై, ముఖ్యంగా హోటల్ రంగంపై పెను ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ వివాదం కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసు దెబ్బతినడంతో దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ కొరత మొదలైంది. దేశవ్యాప్తంగా హోటల్స్ మూతపడుతున్నాయి. నిత్యం కస్టమర్లతో కిటకిటలాడే హోటల్స్ తయారీని పరిమితం చేసుకుంటున్నాయి. గ్యాస్ లేకపోవడంతో వంటలు చేయలేక, హోటల్ యాజమాన్యాలు తమ కస్టమర్లకు కేవలం కుర్మా, సాంబార్ వంటి ముందే సిద్ధం చేసిన పదార్థాలను మాత్రమే వడ్డిస్తున్నాయి. నేటికి ఎలాగోలా సర్దుబాటు చేశాం కానీ, రేపటి నుంచి గ్యాస్ లేకపోతే హోటల్ నడపడం అసాధ్యం అని హోటల్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్క హోటల్ పరిస్థితి మాత్రమే కాదు దేశవ్యాప్తంగా వందలాది హోటళ్లు ఇదే కారణంతో మూతపడే దిశగా వెళ్తున్నాయి. గల్ఫ్ దేశాల నుండి రావాల్సిన గ్యాస్ నిలిచిపోవడంతో బల్క్ సరఫరాపై ఆధారపడే కమర్షియల్ హోటల్ రంగం కుప్పకూలుతోంది. భారతదేశం తన ఎల్‌పీజీ అవసరాలలో దాదాపు 40 నుంచి 45 శాతం వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులో సింహభాగం ఇరాన్, యూఏఈ, కతార్ వంటి దేశాల నుంచే వస్తుంది. హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతల వల్ల సరఫరా నిలిచిపోవడంతో, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కోటాపై తీవ్రమైన ఆంక్షలు విధించారు.

## మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది. డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు.

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

న్యూఢిల్లీ,మార్చి: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా



వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది.

## పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం

'లెబనాన్ కార్ప్స్ కమాండర్ దావూద్ అలీ జాదే, లెబనాన్‌లోని ఇరాన్ కుద్‌ఫోర్స్ శాఖలకు నిధులను బదిలీ చేసే మాజిద్ హసిని, లెబనాన్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ సెక్టార్ కమాండర్ అలీ రెజా అజార్, లెబనాన్ కార్ప్స్‌లో ఇంటెలిజెన్స్ ఆపరేటివ్ హసన్ అహ్మద్‌ను హతమార్చాం. " అని పోస్టు చేసింది. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ సైనిక కార్యాలయ కొత్త అధిపతి అబు అల్ ఖాసిం బాబాయాన్‌ను కూడా హతమార్చినట్లు మరో పోస్టులో ఐడీఎఫ్ తెలిపింది. ఆపరేషన్ రోరింగ్ లయన్‌లో భాగంగా ఈ మెరుపు దాడి జరిగిందని పేర్కొంది. మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలోనూ యుద్ధం మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలో సౌదీ ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరం వైపు ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని అడ్డగించి నాశనం చేశామని సౌదీ అరేబియా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు. దేశ రాజధాని నగరం రియాద్‌లో ప్రయోగించిన రెండు డ్రోన్‌లను తమ దళాలు కూల్చివేసినట్లు పేర్కొన్నారు. వాషింగ్టన్‌తో దౌత్య చర్చలలో తిరిగి పాల్గొనే అవకాశాన్ని తోసిపుచ్చారు. అమెరికాతో చర్చలు జరపడం అనే ప్రశ్న మరోసారి తలెత్తుతుందని తాను అనుకోవట్లేదని తెలిపారు. ఎందుకంటే అమెరికాతో చర్చలు తమకు చేదు అనుభవాన్ని మిగిల్చాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. టెహ్రాన్ శత్రువులను ఎదుర్కోవడానికి నిమగ్నమై ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి స్పష్టం చేశారు. "మేము గతేడాది జూన్‌లో అమెరికాతో చర్చలు జరిపాం. చర్చల మధ్యలో అమెరికా మాపై దాడి చేసింది. ఈ ఏడాది మళ్లీ చర్చలు ప్రారంభించాం. మాపై దాడి చేయాలనే ఉద్దేశ్యం లేదని వారు మాకు హామీ ఇచ్చారు. ఇరాన్‌తో అణు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకుంటామని, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొంటామని అన్నారు. దౌత్యపరమైన పురోగతి లభించేటప్పటికే ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడులకు దిగాయి. కాబట్టి అమెరికాతో చర్చలు ఇకపై మా అజెండాలో లేవు. " అని సయ్యద్ అబ్బాస్ స్పష్టం చేశారు.

## త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

అమెరికా–ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని త్వరగా ముగించేందుకు పుతిన్ కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. వాషింగ్టన్ చొరవతో జరిగిన ఈ చర్చల్లో యుద్ధాన్ని దౌత్యమార్గాల ద్వారా పరిష్కరించుకోటంపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపింది. ఉక్రెయిన్ యుద్ధం, వెనెజువెలా అంశాలు కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఈ చర్చలు యుద్ధ వాతావరణాన్ని తగ్గించేందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్లు రష్యా తెలిపింది. మరోవైపు ఇరాన్‌పై యుద్ధం చాలా వరకు పూర్తైందని, గతంలో అంచనా వేసిన నాలుగైదు వారాల కన్నా ముందే ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఇరాన్‌కు ఇప్పుడు నేవీ, ఎయిర్‌ఫోర్స్, కమ్యూనికేషన్లు లేవని, వారి క్షిపణులు చెల్లాచెదురుగా పడుతున్నాయని తెలిపారు. ఆసియాకప్‌లో పాల్గొన్న ఇరాన్ మహిళా ఫుట్‌బాల్ జట్టును స్వదేశానికి పంపవద్దని ఆస్ట్రేలియాను కోరారు. వారికి అక్కడే ఆశ్రయం కల్పించాలని సూచించారు. లేకుంటే అమెరికా వారిని చేరదీస్తుందని ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీని ఎంపిక చేయడంపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో ఇరాన్ పెద్ద తప్పు చేసిందన్నారు. మొజ్తబా ఎంతకాలం పదవిలో కొనసాగుతారో తెలియదని, ఐతే ఆయన ఎంపిక సరైన నిర్ణయం కాదని తాను భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. తన మనసులో మొజ్తబా ఖమేనీకి బదులుగా మరొకరు ఉన్నారని వివరించారు. అణు కార్యక్రమాలు, క్షిపణి పరీక్షలు ఆపాలన్న అమెరికా డిమాండ్‌ను అంగీకరించకుంటే మొజ్తబాను లక్ష్యంగా చేసుకోవడానికి వెనుకాడబోమని ట్రంప్ తన సన్నిహితుల్తో అన్నట్లు అమెరికా మీడియా తెలిపింది. అటు ఇరాన్ చమురు క్షేత్రాలను ఆధీనంలోకి తీసుకోవడం గురించి ఇప్పుడే మాట్లాడితే తొందరపాటు అవుతుందన్నారు. మరోవైపు ఇంధన ధరలు నియంత్రించే క్రమంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. కొన్ని రకాల చమురు ఆంక్షలను తొలగించనున్నట్లు వెల్లడించారు. యుద్ధం నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగకుండా, నిరంతర సరఫరా కొనసాగడానికి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ వివరించారు. 'మేము కొన్ని దేశాలపై ఆంక్షలు విధించాం. పరిస్థితి సాధారణ స్థితికి వస్తే మేము ఆ ఆంక్షలు తొలగిస్తాం' అని చెప్పారు.

## ఎన్టీఆర్‌కు ఏమైంది?

(మొదటి పేజీ తరువాయి)

కనీసం ఒక్కసారైనా మమ్మల్ని పట్టించుకోండంటూ అభిమానులు అదే పనిగా కోరారు. కానీ, ఇదుగో వస్తా .. అదుగో వస్తా అంటూనే ఉన్నాదు తప్ప వారిని కలవడం మాత్రం చేయడం లేదు. దీంతో అసలు ఎన్టీఆర్ కు ఏమైంది? ఎందుకు ఇలా చేస్తున్నారు? అంటూ ఫ్యాన్స్ అంతా తెగ వర్రీ అవుతున్నారు. అభిమానుల్ని కలవడంలోనే కాదు.. తన నట కులానికి చెందిన వారిని కూడా కలవకుండా దూరంగా ఉంటున్నారు. ఇటీవల వివాహం చేసుకున్న సినీ ప్రముఖులను కూడా కలవలేదు. విజయ్ దేవరకొండ–రష్మిక పెళ్లి రిసెప్షన్ కు గానీ, అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ రిసెప్షన్ కుగానీ, ఆ తరువాత రిసెప్షన్ కుగానీ తారక్ హాజరు కాలేదు. కనీసం తన కుటుంబంలో ఎవరినో ఒకరినైనా పంపించలేదు. పోనీ సినిమాలతో బిజీగా ఉన్నారా.. అదే పనిలో విదేశాల్లో ఉండిపోయారా అంటే.. అదీ లేదు. హైదరాబాద్ లోనే ఉన్నారు. మహా అయితే రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ చేస్తున్నారు. అల్లు శిరీష్ అన్నయ్య అయిన అల్లు అర్జున్ తో ఎన్టీఆర్ కు మంచి బాండింగ్ ఉంది. బావా.. బావా అని పిలుస్తారు. అయినా.. అల్లు వారి ఇంట్లో జరిగిన పెళ్లికి కూడా రాకపోవడంతో అసలు ఏం జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అవతారం మారిపోయి..:** నిజానికి జూనియర్ ఎన్టీఆర్.. గతంలో ఉన్నట్లుగా లేరు. శారీరకంగా చాలా నీరసంగా కనిపిస్తున్నారు. ఆ మధ్య షూటింగ్ లో చిన్నపాటి ప్రమాదం జరిగి స్వల్ప గాయాలయ్యాయి. ఆ తరువాత తన బావమరిది నటించిన సినిమా ఫంక్షన్ కు, కాంతార–2 సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ కు తారక్ హాజరయ్యారు. అప్పటికే ఆయన చాలా చిక్కిపోయి కనిపించారు. అనంతరం ఒక వాణిజ్య ప్రకటనలో గుబురు గడ్డంతో కనిపించిన ఎన్టీఆర్.. బక్కచిక్కిపోయి చూసినవారే ఆందోళన చెందేలా చేశారు. ఆయనను చూసి ఫ్యాన్సంతా తీవ్ర ఆందోళన చెందారు. మళ్లీ ఈ నెల 9వ తేదీన బెంగళూరులో ఓ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. గతంలో కన్నా ఈసారి కాస్త మెరుగ్గా కనిపించినా.. ఎన్టీఆర్ ముఖంలో మాత్రం కళ లేకుండా పోయింది. అయితే ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం కోసం డైటింగ్ చేస్తూ కావాలనే ఇలా మారిపోయారని తారక్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. కానీ, ఎంత సినిమా కోసమైనా ఇంత నీరసంగా మారిపోవాలా? అని అభిమానులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఈ బక్కచిక్కిన అవతారంతో జనాలకు కనిపించడం ఇష్టంలేకనే ఆయన బయటకు రావడంలేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లామంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

**హైదరాబాద్:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

## పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

హైదరాబాద్,మార్చి10(ఆర్ఎన్ఎ):తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి,ఇతర ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యాటక ఆస్తుల వినియోగం, ప్రాచుర్యం, ప్రచారం, ఆదాయ మార్గాలు, హరిత హోటళ్ల నిర్వహణ, పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ప్రధాన పర్యాటక ప్రాంతాలలో సూచిక బోర్డులు, ఫుడ్ కోర్టులు, టూరిజం సమాచార కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాల స్థితిగతులపై మంత్రి సమీక్షించారు. బోటింగ్ సౌకర్యాలు, కాటేజీలు, వ్యూ పాయింట్లు, హరితహోటళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పర్యాటకుల సంఖ్య పెరిగేలా, వారికి మరింత సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రపంచ పర్యాటక ముఖ చిత్రంలో తెలంగాణ కీలక స్థానంలో ఉండాలనే సీయం రేవంత్ రెడ్డి అకాంక్షలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధి, బ్రాండింగ్, ప్రమోషన్, ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

# అబద్దాల ప్రచారం మాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్




**భూదాన్ పోచంపల్లి, మార్చి10(ప్రభాత సూర్య):** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల డబ్బుతో కేరళ రాష్ట్రంలో అబద్ధపు ప్రచారం చేస్తూ మలయాళ పత్రికల్లో కోట్ల రూపాయల ప్రకటనలు ఇస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించినారు. ఇప్పటికైనా అబద్దాలు మాని ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి సిపిఎం గ్రామ శాఖ సమావేశం కంజర్ల అశోక్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి , కేరళలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ( ఎల్డిఎఫ్ ) ప్రభుత్వానికి 'నక్కకు నాగలోకానికి' ఉన్నంత తేడా ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని నెలకు ?4,000 పింఛను హామీ ఇప్పటికీ నెరవేర్చలేదని, నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదని, రైతు భరోసా ఐదు విడతల్లో ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికే మూడు దఫాలు ఎగగొట్టారని అన్నారు. వ్యవసాయ కార్మికులకు 'కూలీ బంధు' పేరుతో రెండు సంవత్సరాలుగా కేవలం సర్వేలు మాత్రమే చేస్తున్నారని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎక్కడ బాయే, దళిత బంధు బదులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బందు ఎక్కడా అమలు చేశారని విమర్శించారు. గ్యాస్ సబ్సిడీ లేదు, ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి జిల్లాకు వచ్చి మూసీ మురికిని అరికడతామన్న హామీ గుర్తులేదా..? ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ముఖ్యమంత్రి కేరళ రాష్ట్రంలో మాత్రం అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పేదల నివాసాలపై బుల్డోజర్లు పంపి ఇళ్లను కూల్చి ప్రజలను రోడ్డుపైకి నెట్టిన సంఘటన ప్రజలు మరిచిపోతారని అన్నారు. కేరళ రాష్ట్రంలోని ఎర్రజెండా ప్రభుత్వం పేదల కోసం 5 లక్షల పక్కా గృహాలను నిర్మించి ఒకే రోజు గృహప్రవేశాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. దళితులను పూజారులుగా నియమించి శతాబ్దాలుగా కొనసాగుతున్న కుల వివక్షకు సవాల్ విసిరిందని, వివక్షపై యుద్ధం ప్రకటించిందని ఆయన కొనియాడారు. ఇది సామాజిక సమానత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచి దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిందని తెలిపారు. మన రాష్ట్రంలో ఈ ప్రభుత్వంలో నాగర్‌కర్నూల్ పరిధిలో పసిపాప మరణించిన ఘటనలో ఇప్పటికీ ఆధిపత్య కులాల వారికి రాజకీయ మద్దతు కొనసాగుతుందో ఈ ఒక్క ఘటన ద్వారా తెలిసిపోయిందని అన్నారు. దళితులకు రక్షణ కల్పించడంలో కేరళ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని నీతి ఆయోగ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రామికుల హక్కుల కోసం 'లేబర్ కోడ్స్'కు వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం ముందుండి పోరాటం చేస్తోందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్న మన రాష్ట్రంలో, కర్ణాటక రాష్ట్రంలో కార్మికులపై భారం మోపుతూ 11 గంటల పని విధానాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక చట్టం తెచ్చి చట్టబద్ధ హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కేరళ మాత్రమేనని తెలిపారు. కేరళలో భూమి లేని పేదలకు భూమి హక్కులు కల్పించే కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, డిగ్రీ వరకు ఉచిత విద్య అందిస్తూ ప్రజా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. కానీ మనరాష్ట్రంలో, కర్ణాటక రాష్ట్రాల్లో ఇన్సూరెన్స్ పేరుతో వైద్య రంగాన్ని కంపెనీలకు ధారాదత్తం చేస్తూ, విద్యను కార్పొరేట్ రంగానికి అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఇతర రాష్ట్రాల్లో అబద్ధపు ప్రకటనలు మాని మన రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వము అమలు చేయాలని నర్సింహ సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు పగిళ్ళ గంగారెడ్డి, మల్లారెడ్డి, బాత్క బిక్షపతి, కాగు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనమైన శ్రీ సావిత్రి బాయి పూలే 129.వ వర్ధంతి

### మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త కవి రచయిత్రి అట్టడుగు నిమ్నవర్గాల జాతీ కోసం పరితపించిన విద్య క్రాంతి జ్యోతి

### వర్ధంతి సందర్భంగా ఆమెకు బీసీ జేఏసీ నివాళు లు

### బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మర్చి 10 )ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థినిలకు సావిత్రి భాయ్ పూలే 129.వ వర్ధంతి సందర్బంగా పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్స్ సామాగ్రి పంపిణి చేయడం జరిగింది.ప్రతి ఒక్కరూ చదువుల తల్లి సావిత్రి బాయి పూలే ఆశయ సాధన కొరకు ఎక్కడైతే అణచివేత గురైనారో -అక్కడ చదువుతూ సమాధానం చెప్పాలన్నారు సాంఘి క సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన శ్రీ సావిత్రి బాయి పూలే 129.వ వర్ధంతి సందర్భంగా బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ బాలికల వసతి గృహంలో మంగళవారం రోజున నిర్వహించిన సావిత్రి భాయి పూలే 129.వ వర్ధంతి సందర్భంగాబీసీ బాలికల వసతి గృహ బాలికలకు రేపు జరగబోయే పదవతరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్స్, మరియు పెన్స్ పంపిణి చేయడం జరిగిందివారు భవిష్యత్తు లో మంచి స్థాయికి చేరుకోవాలి అని అన్నారు అంతేకాకుండా బీసీ జేఏసీ నాయకులు, మహిళా సంఘం నాయకులు కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ సమాజంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు,బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడానికి సావిత్రిబాయి చేసిన త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. ఆ కాలంలో మహిళలు చదువుకోవడమే నేరంగా భావించే పరిస్థితుల్లో,ఎన్నో అవమానాలను భరించి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా రికార్డు సృష్టించారని గుర్తుచేశారు. జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ, బాల్య వివాహాల నిర్మూలనకు, వితంతు పునర్వివాహాలకు ఆమె అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆమె తన భర్త పూలే గారితో కలిసి అడుగుజాడల్లో నడుస్తూ ఆనాటి బ్రాహ్మణీయ కోణానికి వ్యతిరేకంగా పోరాడి దళిత బహుజన బడుగుల కోసం వారు చదువులు చెప్పారని వారు అని అన్నారు ఈ రోజుల్లో కూడా మహిళలు అనేక ఆటు పోట్లు గురవుతున్నారని వారందరూ సావిత్రిబాయి పూలేని గారిని ఆదర్శంగా తీసుకొని ఎక్కడైతే అణచివేత గురైనారు అక్కడ చదువుతూ సమాధానం చెప్పాలన్నారు భారతదేశంలో మహిళలు చదువుకోవాలని తన జీవితాన్ని త్యాగం చేసి అనేక అవమానాలను భరించి వారు ఎదుగుదలకు అనేక రకాలుగా ప్రోత్సహించిన సంఘసంస్కర్త మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు ఆమె 129.వ వర్ధంతి సందర్భంగా ఆమె ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు ::ఈ కార్యక్రమంలో ::బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షురాలు సందేనా బోయిన జయమ్మ, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్ రజక,బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి,బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు ఉరిబండి శ్రీనివాస్ యాదవ్,బీసీ యువజన నాయకులు ఎస్ పి నాయుడు, బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్, విజయ, జ్యోష్ణ, ఇందు, హేమలత, శైలజ, మనీషా, అశ్విని, ప్రియదర్శిని, శ్రీజ, అనన్య, రేణుక, ధనలక్ష్మి, శరణ్య, వైష్ణవి, సింధు, దివ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ ఎంపి గా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన ఐలయ్య యాదవ్



సంస్థాన్ నారాయణపురం, మార్చి 10(ప్రభాత సూర్య): రాజ్యసభ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ కలిశారు హైదరాబాదు సెక్రటేరియట్ లో నరేందర్ రెడ్డి చాంబర్లో కలిసిన ఐలయ్య యాదవ్ వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరెంటు బిక్షపతి నాయక్,సిలువేరు నరసింహులు, నెట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

## తొలి మహిళా ఉపాధ్యాయురాలికి నివాళులర్పించిన మాజీ డీజీపీ పూర్ణ చంద్రరావు



**హైదరాబాద్, మార్చి10(ప్రభాత సూర్య):** హైదరాబాద్ లక్డీకపూల్ మీడియా పాయింట్ లో మంగళవారం బీసీ టైమ్స్ అధినేత సంగెం సూర్యారావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలే 129వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్రరావు సర్ హాజరై చదువుల తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. మాజీ డీజీపీ పూర్ణ చంద్రరావు సర్ మాట్లాడుతూ ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన తీరు విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి పూణేలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన మొదటి పంతులమ్మగా పేరు సంపాదించుకున్న తీరు నేటి యువతీయువకులు సావిత్రి బాయి బాటలో నడిచి సమసమాజ స్థాపనకై ప్రతిఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ,రిటైర్డ్ ఏసీపి తుమ్మలపల్లి నారాయణ, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ సోమ, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, బీఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్ కొంకటి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

### సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి10(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ తో కలిసి ప్రారంభించి అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు .కార్యక్రమంలో భాగంగా సుమారు 96 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంరెడ్డి నరసింహ, వార్డ్ మెంబర్లు సూర పెల్లి వెంకటేష్, బల్గూరి శివ, ఉప్పల కృష్ణ, గునిగంటి రాజు, మద్ది అజయ్ గోపాలమిత్ర శివాజీ, సుజాత రైతులు, తదితరులు పాల్గొన్నారు..

## 2వ రోజు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

### పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 10(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామంలో 2వ రోజు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం భాగంగా కేసారం కాలనీ, పాత ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర చెత్తాచెదారం, మురికి కాలువలు, రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు అనేకముగా ఉన్నాయి. గ్రామం శుభ్రం కోసం స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం రెండవ రోజు ఏర్పాటుచేసి ప్రైవేట్ సిబ్బందితో శుభ్రం చేపిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు సూరపల్లి వెంకటేష్, సింగపంగా ప్రశాంతి రమేష్, మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు కొండ నవీన్ గౌడ్, రేవన పెల్లి గోపాల్, పెద్దగోని గిరి, బానోతు కిరణ్, గ్రామపంచాయతీ సిబ్బంది, పున్నం యాదగిరి, రేవనపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## తోటి డ్రైవర్ కు జై దుర్గామాత లారీ డ్రైవర్ యూనియన్ ఆర్థిక సహాయం

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 10(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ గవ్వల అనిల్ ఇటీవల లారీ పట్టా కడుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో కాలికి గాయాలు కావడంతో విషయాన్ని తెలుసుకున్న తోటి డ్రైవర్స్ జై దుర్గామాత లారీ డ్రైవర్ యూనియన్ వారు గవ్వల అనిల్ ని పరామర్శించి 25000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలాంటి డ్రైవర్స్ కి ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు జై దుర్గామాత లారీ డ్రైవర్స్ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొండ వినయ్ గౌడ్,ఉపాధ్యక్షుడు ఎడ్ల వెంకటేష్,వనమోని గోపాల్, ప్రదానకార్యదర్శి దూసరి శ్రీశైలం, మద్ది అశోక్, అంతటి కృష్ణ, బద్దుల శివశంకర్, బోయ శ్రీను,చేరుకుపల్లి కృష్ణ, జనగాం వెంకటేష్,అలాగే లారీ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు



## మన చుట్టు ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుందాం... ఆరోగ్యమే మహాభాగ్యం...



మాదాపూర్ ప్రభాత సూర్య : చెత్తవేయకుండా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరుతూ మాదాపూర్ సర్కిల్ 50 శానిటేషన్ సిబ్బంది ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదాపూర్ డివిజన్ లోనీ పార్వత్ నగర్ మరియు తదితర వద్ద బహిరంగ ప్రదేశంలో చెత్త వేయకుండా ఆపిల్ పండ్లను మరియు గులాబీ పూవుతో అవగాహనా కలిపించిన జిహెచ్ఎంసి సిబంది శానిటేర్టీ ఫిల్డ్ అసిస్టెంట్ అజహరుద్దీన్ మాదాపూర్ లోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దని, చెత్తను వాహనాల్లోనే వేసి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. నగరాన్ని, మన చుట్టు ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుందామని కోరుతూ గులాబీ పువ్వులిచ్చి, పండ్లను ఇచ్చి ప్రజలను వేడుకున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**అమీన్ పూర్,మార్చి 10,ప్రభాత సూర్య :** నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా క్రీడోత్సవాలను మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రెండు రోజులపాటు నియోజకవర్గ స్థాయి మహిళా క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని..మార్చి 12వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో వేలాదిమంది మహిళలతో మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రీడలలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు, రాములు, సుధాకర్, సిఐ వినాయక్ రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, మహిళ క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రాంతి నగర్ లో సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం...

**ఆలేరు మార్చి 10 ప్రభాత సూర్య..:** ఆలేరు మున్సిపల్ పరిధిలోని క్రాంతి నగర్ లో 99 రోజుల కార్యచరణ ప్రణాళిక భాగంగా మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, ఐదో వార్డ్ కౌన్సిలర్ పాసికంటి సంపత్, 11 వ వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్ కాలనీలో పర్యటించి సమస్యల గురించి కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు తెలిపిన సమస్యల పైన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ అతి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మైలబోయిన వినోద్ కుమార్, గుల్లపల్లి శ్రీకాంత్, హరికృష్ణ, సోమరాజు, శివ, రాజేష్ శివ కుమార్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో స్టేషనరీ కిట్ల పంపిణీ





**పటాన్చెరు,మార్చి 10,ప్రభాత సూర్య :** మండలం లోని తన నిరంతర దాతృత్వ కార్యక్రమాలు, సమాజాభివృద్ధికి నిబద్ధతలో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇటీవల రుద్రారంలోని ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లను పంపిణీ చేసింది. గీతం విద్యార్థులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల అభ్యాసకుల విద్యా ప్రయాణానికి మద్దతు ఇవ్వడం, విద్యపై వారి ఆసక్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా విద్యార్థులు వారికి అవసరమైన స్టేషనరీ సెట్లతో పాటు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎస్టేట్ అధికారి డీవీఏ మోహన్ మార్గదర్శనం, పర్యవేక్షణలో 2013 నుంచి సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లు, ఇతరత్రా విద్యా సహాయం చేస్తున్నారు. ఈ కిట్లను అందుకున్న పాఠశాల బాలలు ఎంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తూ, ఫోటోలకు పోజులిచ్చారు. గీతం, అందులోని విద్యార్థులు ప్రదర్శించిన దాతృత్వం, సామాజిక బాధ్యతను ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు అభినందించారు. వీడీసీ కోచ్ పార్థసారథి, ఇతర విద్యార్థి వాలంటీర్లతో కలిసి ఈ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా, తన చుట్టుపక్కల సమాజాలలో విద్యను పెంపొందించడానికి, బాలల మనస్సులను శక్తివంతం చేయడానికి గీతం తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూనే ఉంది.

# అమీన్పూర్ సర్వే నంబర్ 196 ప్లాట్ యజమానుల సమస్యలపై అధికారులకు వినతి

### ప్లాట్ల నియమబద్ధీకరణ కోరుతూ, మలిన జల శుద్ధి కేంద్ర నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం





**అమీన్ పూర్, మార్చి 10,ప్రభాత సూర్య :** అమీన్పూర్ మున్సిపల్ పరిధి లోని సర్వే నంబర్ 196 పరిధిలో ఉన్న శుభోదయ వెల్ఫేర్ సొసైటీకి చెందిన ప్లాట్ యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు రెవెన్యూ అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. సర్వే నంబర్ 196 భూమిని 1958 జూలై 25న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 1961 సంవత్సరంలో ఐదుగురు వెనుకబడిన వర్గాలకు ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. ఆ ఐదుగురు భూమి పన్నులు చెల్లిస్తూ తమ పేర్లపై మ్యూటేషన్ కూడా పొందినట్లు వివరించారు. తరువాత 1984లో అమీన్పూర్ గ్రామ పంచాయతీ అనుమతితో స్థల విభజన చేసి, రిజిస్ట్రేషన్ పత్రాల ద్వారా ప్లాట్లను విక్రయించినట్లు చెప్పారు. తమ వద్ద ఉన్న పత్రాలన్నీ అధికారిక రిజిస్ట్రేషన్ పత్రాలేనని పేర్కొన్నారు. అయితే 2007 సంవత్సరంలో ఈ భూమి ప్రభుత్వ భూమి అని పేర్కొంటూ ప్లాట్ల రిజిస్ట్రేషన్ నిలిపివేయబడిందని తెలిపారు. అప్పటి నుండి న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు వివరించారు. ఈ విషయంలో పలు వ్యాజ్యాలు దాఖలైనాయని, న్యాయస్థానం శుభోదయ వెల్ఫేర్ సొసైటీకి అనుకూలంగా తాత్కాలిక ఆదేశాలు ఇచ్చి సర్వే నంబర్ 196 ప్రాంతంలో ఎవరూ జోక్యం చేసుకోకూడదని పేర్కొన్నట్లు తెలిపారు. అయినా కూడా ప్రభుత్వ అధికారులు అక్కడ మలిన జల శుద్ధి కేంద్రం నిర్మిస్తామని చెప్పి ప్లాట్ యజమానులను భయాందోళనలకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రజా ప్రతినిధి రఘునందన్ రావు చొరవతో, అమీన్పూర్ ప్రాంత నాయకురాలు తనూజ రెడ్డి సహకారంతో ప్లాట్ యజమానులు ఈ రోజు రెవెన్యూ అధికారిని కలిసి తమ వద్ద ఉన్న అధికారిక పత్రాలతో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, కె. నరసయ్య, అబ్దుల్ వారీస్, శ్రీనివాసులు రెడ్డి, వాసు నాయుడు, రాధాకృష్ణ, టి.వి. రావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తమ సమస్యను పరిశీలించి న్యాయం చేయాలని ప్లాట్ యజమానులు అధికారులను కోరారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు





మిర్యాలగూడ మార్చి 10:-( ప్రభాత సూర్య): పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం ఆలగడప, హనుమపేట, లావుడి తండా గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మంగళవారం ప్రారంబించారు. సుమారు 424 పశువులకు టీకాలు వేసామని ఆలగడప పశు వైద్యాధికారి డాక్టర్ ఎన్. దుర్గారమాదేవి తెలిపారు. కార్యక్రమంలోశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ జై వెంకట్ రెడ్డి, డాక్టర్ శంకర్రావు, ఆలగడప సర్పంచ్ ఇంద్రపల్లి కుమారి, వార్డ్ మెంబర్లు, లావుడి తండాసర్పంచ్ లావుడి శ్రీహరి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో డాక్టర్ చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్ డాక్టర్ ఎన్.దుర్గారమాదేవి సిబ్బంది సిహెచ్.చిరంజీవి, విఎల్వో , ఎల్ఎస్ఏ శ్రీకాంత్ , నాగేందర్, నాగరాజు, సుభానా,



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడుల బహుకరణ చేస్తున్న మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్

**తుర్కపల్లి ,మార్చి 10 ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ పరీక్షా పాడ్ లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మండలంలో మొదటి స్థానం సంపాదించిన విద్యార్థులకు తానే స్వయంగా ఢిల్లీ పర్యటనకు తీసుకొని వెళ్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. మోతీరాం తండా కు చెందిన బానోతు శ్రీను మాట్లాడుతూ పాఠశాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, మాధవరం కృష్ణ, గుండ ప్రభాకర్, మాధవరం రాజయ్య, సురబోయిన యాదగిరి ,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

## పరిశుభ్రమైన ఆలేరు లక్ష్యంగా క్రమశిక్షణతో పనిచేయాలి: చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్





**ఆలేరు, మార్చి 10: ప్రభత్వ సూర్య:** ఆలేరు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బిజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ సిబ్బంది అందరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఆలేరు మున్సిపాలిటీని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి సిబ్బంది బాధ్యతగా పని చేయాలని తెలిపారు.సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఈ సమావేశంలో పరిశీలించి, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ బి. జగన్ మోహన్, 2వ వార్డు కౌన్సిలర్ వానరసి మరియమ్మతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ఆన్ గర్ల్ చైల్డ్ పై పిల్లలకు వ్యాసరచన



**మిర్యాలగూడ మార్చి 10:- (ప్రభాత సూర్య):** ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని బండమీదిగూడెం సెక్టార్ యాద్గార్పల్లి జడ్పిహెచ్ఎస్ లో మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రేఖల మమత ఆదేశాలతో మంగళవారం బేటీ బచావో బేటి పడావో(బిబిబిపి) కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ఆన్ గర్ల్ చైల్డ్ పై పిల్లలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులను సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ కె.నాగమ్మ అందజేశారు. సూపర్వైజర్ వి.హేమదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు ఈ మధ్యకాలంలో మొబైల్ లో అనేకరకాల యాప్స్ లలో మరియు ఇతర లింక్స్ లలోఫ్రెండ్స్ రిక్వెస్ట్ పేరిట ఎన్నో మోసాలకు గురవుతూ తనువు చాలిస్తున్నారు. మితిమీరిన సోషల్ మీడియాతో ఒంటరితనం, ఆందోళన, డిప్రెషన్, నిద్రలేమి తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుందన్నారు. దీనికి కారణం తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలను నమ్మి లొంగిపోకుండా ఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకుండా 100 కు కాల్ చేసి అక్కడి సమాచారాన్ని పోలీసులకు తెలపాలన్నారు. ఆడపిల్లలకు 18సంవత్సరాలు, మగపిల్లలకు 21 సంవత్సరాల వయస్సు పూర్తయ్యేంత వరకు వివాహాలు చేయరాదన్నారు. బాల్యవివాహాలకు పాల్పడిన వారు చట్టపర శిక్ష అర్హులవుతారనన్నారు. ఆడపిల్లల్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత, అలాగే ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది. ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయన్నారు. ఆడపిల్లలు వద్దనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేసిన ఉయ్యాలలో వేయాలన్నారు. అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడ దన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 100లకు కాల్ చేసి తెలపాలన్నారు. సురక్షిత స్పర్శ అసురక్షితమైన స్పర్శ, ఆడపిల్లల చదువు, ఆడపిల్లల భద్రత, అక్రమ దత్తత గురించి ,పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా అందరూ చదువుకోవాలని, బాల్యవివాహాలు చేసుకోకూడదని, అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి.హేమదేవి,జడ్పీహెచ్ఎస్ యాదగార్పల్లి హెడ్ మాస్టర్ ఎల్.బాలునాయక్ , టీచర్స్ వెంకట్ మహేశ్వరం, సైదాచారి, ఎల్.రాము, బి.రూపూ సింగ్, స్కూల్ స్టాఫ్, పంచాయతీ కార్యదర్శి బి.విజయ్ అంగన్వాడీ టీచర్స్ జె.లక్ష్మి, కె. భాగ్యలక్ష్మీ, ఎస్కె .నాగుర్ బీ, కె. సత్యలక్ష్మి స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.



## పేదింటి బిడ్డకు ఆపన్న హస్తం

**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** పేదరికం కారణంగా చదువు కొనసాగించడానికి ఇబ్బంది పడుతున్న ఆడబిడ్డ కు అండగా బీజేపీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి నిలిచి తన దాతృత్వం చాటుకున్నారు. తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని బ్రిలియంట్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గంగాపురం ప్రణతి కి చదువుకు ఆర్థిక సహాయం అందజేశారు.ప్రతి సంవత్సరం తన సొంత నిధులతో ఫీజులు చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ రోజు పాఠశాలకు వెళ్లి ఈ సంవత్సరానికి సంబందించిన ఫీజు చెల్లించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఆర్ టీం సభ్యులు,బీజేపీ నాయకులు బచ్చిగళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామభక్త హనుమానాలాయాన్ని దర్శించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర జీయర్ స్వామి, ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ , మార్చి 10:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని శ్రీ రామభక్త హనుమాన్ దేవాలయంను శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారితో పాటు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మంగళవారం దర్శనం చేసుకున్నారు.ఈ నెల 26న నిర్వహించబోయే శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహణ కోసం భక్తులతో కలిసి బిక్షాటన చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రేపాల పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.




## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా 2కె రన్



**మిర్యాలగూడ మార్చి 10:-( ప్రభాత సూర్య):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమాన్ని శాసనసభ్యులుబత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ నుండి ఫ్లైఓవర్ వరకు 2కె రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, మునిసిపల్ చైర్మన్ చిలుకూరు సుధాబాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, తహసీల్దార్ పి.శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, సిబ్బంది కౌన్సిలర్స్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## చల్లటి కబురు... ఈ నెల 16 నుంచి వర్షాలు

**తుర్కపల్లి మార్చ్ 10 ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చల్లటి కబురు అందింది. తెలంగాణ రాష్ట్రంలో ఎండలు దంచికొడుతోన్న ఈ తరుణంలో అకాల వర్షాలు పడతాయని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ నెల 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దాదాపు వారం రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉరుములతో కూడిన వడగళ్ల వర్షం పడే ప్రమాదం కూడా ఉన్నట్లు తెలిపారు వాతావరణ శాఖ నిపుణులు. రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, అదిలాబాద్, నల్గొండ లాంటి జిల్లాల్లో కొన్నిచోట్ల వడగండ్ల వర్షాలు పడే ప్రమాదం ఉంచి ఉన్నట్లు స్పష్టం చేశారు.ఈ నెల చివరి దాకా ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతాయని కూడా తెలిపారు. ముఖ్యంగా ఏప్రిల్ మాసంలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చు అని స్పష్టం చేశారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 15వ తేదీ వరకు పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల నుంచి 40 డిగ్రీల మధ్య నమోదు అవుతున్నాయి. మధ్యాహ్నం అయింది అంటే చాలు.. విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. బయట కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంటోంది. ఇంకా రాత్రి తీవ్రమైన ఉక్కపోతతో జనాలు అల్లాడుతున్నారు.

## పలు సమస్యలపై జీహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందచేసిన ఎలిమినేటి నరసింహ రెడ్డి



**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** జీహెచ్ఎంసీ (ఆదిభట్ల సర్కిల్) డిప్యూటీ కమిషనర్‌ను తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి నేడు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి జెడ్పి రోడ్డు (సాగర్ హైవే నుంచి తొర్రూర్ వరకు) చాలా ప్రమాదకరంగా మారిందని,రాత్రి సమయంలో వీధి దీపాలు లేకపోవడం వల్ల ఈ రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని రోడ్డుపై వీధి దీపాలు,సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని డిప్యూటీ కమిషనర్‌ను నరసింహారెడ్డి కోరారు.ఇదే కాకుండా మునగనూరులోని పలు కాలనీలలో గత 10 సంవత్సరాల నుంచి నివాసాలు ఉంటున్నా సరైన రోడ్లు, వీధి దీపాలు లేకపోవడంతో ఆయా కాలనీవాసులు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఇప్పటికైనా స్పందించి ఆయా కాలనీలలో రోడ్లు, వీధి దీపాలు తక్షణమే శాంక్షన్ చేసి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజల భద్రత, సౌకర్యం కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ ఖచ్చితంగా ఈ సమస్యలకు పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురేష్ నందగిరి,గుండ కృష్ణ, యాటలి శేఖర్ రెడ్డి,ఎలిమినేటి భరత్ రెడ్డి,అనిల్, మనోహర్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది .. గొంగిడి మహేందర్ రెడ్డి ..







ఆలేరు మార్చి 10 ప్రభాత సూర్య: ఆలేరు పట్టణంలో బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్, క్యారం బోర్డు, చెస్ టాలెంట్ టెస్ట్ క్రీడలు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న పోటీలు మంగళవారంతో ముగిసిన సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ టెస్కాబు వైస్ చైర్మన్ డిసిసిబి అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తే విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ అధ్యక్షుడు సీస శివ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పస్పరి శంకరయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ ,విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య, కౌన్సిలర్లు బీజేని కళ్యాణి మధు, యాట శివ, పాకాల మౌనిక హరీష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ సీస రాజేష్ మాజీ గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, బజరంగ్ యూత్ సభ్యులు బరిగే వెంకటేష్,, ఐలి శివ, మోరిగాడి భాను,రాజబోయిన రాజు,మార్గం వంశీ,కిట్టు టిఆర్ఎస్ నాయకులు ఎండి పాయెజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### గడప గడపకు సంక్షేమ పథకాలు

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లొ భాగంగా 5 వ రోజు తుర్కయంజాల్ లొ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు.అధికారులు అందరు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎవరైన సరే అంతిమలక్ష్యం ప్రజాసంక్షేమమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ,ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ దినేష్,అసిస్టెంట్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్,మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మాజీ కౌన్సిలర్స్ కోషిక ఐలయ్య, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, మెత్తరి అనురాధ దర్శన్, కాకుమాను సునీల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సుజాత్ అలీ, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,మర్రి మహేందర్ రెడ్డి,సామ భీశేరెడ్డి,కొంతం వెంకట్ రెడ్డి, జీవి స్వామి గౌడ్,గుడ్ల అర్జున్, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ఇఫ్తార్ విందు- మమ్మద్ అష్రఫ్, డిప్యూటీ మేయర్, మమ్మద్ ఇసాక్

### మత సామరస్యానికి ప్రతీక

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ బొట్టుగూడ వద్ద ఏర్పాటుచేసిన మహమ్మద్ ఇసాక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు విరమించి, ముస్లింలు మత సామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావానికి, క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని, అల్లాహ్ ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. సాయంత్రం ప్రార్థనల అనంతరం అందరూ కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం కార్పొరేటర్, ఆదిల్, మజీద్,సావిద్, ఇనూస్, అవిదు, షకీల్,అంజత్ పలువురు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ వేడుకను జయప్రదం చేశారు.

## కొనసాగుతున్న కెఎన్ఎం డిగ్రీ కళాశాల శీతాకాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




**మిర్యాలగూడ, మార్చి 10:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం నాలుగో రోజు మంగళవారం మిర్యాలగూడ మండలం గూడూరు, కృష్ణాపురం గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ పరిశుభ్రత చర్యల ప్రోగ్రామ్ నిర్వహించారు. కృష్ణాపురం కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే గ్రామ అభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావటం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమం ఓలో కళాశాల ప్రిన్సిపాల్ భీమర్జున్ రెడ్డి, నాగరాజు, డాక్టర్ రవీందర్, ప్రవీణ్ రెడ్డి, శివకృష్ణ, వీరబాబు, శ్రీను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్.స్వప్న, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతరులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

## రత్నపురి కళాశాలలో విద్యార్థులను చితకబదిన కళాశాల హెచ్వోడి





**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి10:** సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం తురకల ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రత్నపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాలిటెక్నికల్ కళాశాలలో సిఎస్సి ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థులను హోంవర్క్ చేయలేదని సుమారు 15 మంది విద్యార్థులను ఇష్టం వచ్చినట్లు సి లాంగ్వేజ్ బోధించే శివారెడ్డి అనే లెక్చరర్ పక్కనే దొరికిన కంప్యూటర్ కేబుల్ వైర్ తో విద్యార్థులను గోడ్లను బాదినట్లు బాది గాయపరిచారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విలేకరులతో తెలుపుతూ కన్నీరు మున్నీరయ్యారు. వెంటనే హోంవర్క్ చేస్తామని కాల వేల పడిన విడవకుండా రూమ్ లాక్ చేసి ఇష్టం వచ్చినట్లు కొట్టినట్లు విద్యార్థులు వారి ఆవేదన వెలిబుచ్చారు. దెబ్బలు తిన్న విద్యార్థులు సాత్విక్, సందీప్, వినయ్, మహేష్, రామ్, సాయి కిరణ్, నవదీప్ తదితరులు ఉన్నారు. ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత లెక్చరర్ ను ఎందుకు కొట్టావని నిలదీయగా ఇష్టం వచ్చిన రీతిలో సమాధానం చెప్పినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. హోంవర్క్ చేయలేదని కొట్టి మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోమని అడ్డగోలు సమాధానం చెప్పినట్లు తల్లిదండ్రులు తెలిపారు. అలాగే తల్లిదండ్రులను కూడా ఇష్టం వచ్చినట్టుగా బెదిరించినట్లు ఆరోపిస్తున్నారు. కనుక ఇలాంటి లెక్చరర్ ను వెంటనే సస్పెండ్ చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థులు తల్లిదండ్రులు యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.




## ఉత్సాహవంతంగా సాగుతున్న నందినీ అవార్డ్స్ 2026

# జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నృత్యోత్సవాలు







మిర్యాలగూడ మార్చి 10:-( ప్రభాత సూర్య): రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం ఆధ్వర్యంలో కళా భారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు నృత్యోత్సవాలు రెండవ రోజు మంగళవారం ప్రముఖ పారిశ్రామికవేత్త జయిని మురళి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిసోర్స్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్చంద్ర జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ నాటిక, నాటకాలు నేడు సమాజంలో పెచ్చరిల్లుతున్న వివిధ ధోరణులను కళ్లకు కట్టాయి, ఆయా సమస్యలను, సవాళ్లనూ ప్రతిభావం తంగా చర్చించి, పరిష్కారాలను కూడా సూచించా యన్నారు. మొదట సిరిమువ్వ నాట్యమండలి మిర్యాలగూ డ మాస్టారు రాము, అభినయ రుద్రనాట్యమండలి ఖమ్మం మాస్టారు ఫణి కుమార్ సంయుక్తంగా చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించారు చిన్నారులకు అతిధులచే షీల్డులు, సర్టిఫికెట్లను అందజేశారు. అద్దెపల్లి, ఆరాధ్యుల ఆర్ట్స్, తెనాలి, గుంటూరు చే ఎవరు సాంఘిక నాటిక శ్రీకరణం సురేష్ మెమోరియల్ థియేటర్ చే తరమెల్లి పోతున్నది సాంఘిక నాటిక, గుంటూరు అభినయ ఆర్ట్స్ గుంటూరు ఇంద్రాప్రస్థం నాటిక ప్రదర్శిం చారు. ప్రదర్శన అనంతరం నాటికల నటీనటులకు ప్రోత్సాహక బహుమతులు, షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామావతారం, పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి పి.వెంకటలక్ష్మీనారా యణశర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం పాల్గొన్నారు.

## నిషేధిత జాబితా నుండి తొలగించాలి: మహేందర్ రెడ్డి



**ఆలేరు, మార్చి 10 ప్రభాత సూర్య :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నది ప్రజా పాలన కాదని, పేద ప్రజలపై బుల్డోజర్ పాలన నడుపుతున్నారని మాజీ డీసీసీబీ చైర్మన్, డిస్కబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. ఆలేరు పట్టణంలోని గౌడ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు నిజాలు దాచిపెట్టి సెప్టెంబర్ 11న సీసీఎల్ నుంచి తహసీల్దార్‌కు జీవో ఇచ్చి భూములను నిషేధిత జాబితాలో చేర్చారని ఆయన ఆరోపించారు. ఆలేరు పట్టణంలోనే 839 మంది రైతుల భూములు నిషేధిత జాబితాలో చేర్చడంతో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అలాగే 1019, 1026, 961, 589, 7, 1044, 1106, 1115, 526 వంటి సర్వే నంబర్లలో ఉన్న 547 ఇళ్లను కూడా ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చారని తెలిపారు. ఈ జాబితాలో ఉన్న భూములు, ఇళ్లు కొనుగోలు చేయడం లేదా అమ్మడం సాధ్యం కాకుండా పోయిందని, రిజిస్ట్రేషన్ కూడా జరగదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఆలేరు తహసీల్దార్ ప్రజల నుంచి ఎందుకు దాచిపెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లా మొత్తంలో సుమారు 7 వేల ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉండగా, దాదాపు 5 వేల మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ఇటీవల యాదగిరిగుట్టలో ఓ కాంగ్రెస్ కార్యకర్త తన కూతురు పెళ్లి, బ్యాంకు రుణం కోసం భూమి అమ్ముకోలేని పరిస్థితిపై సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, అబద్ధాలతో నడుస్తున్న పార్టీగా కాంగ్రెస్ నిలిచిందని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యేకు నిజంగా ధైర్యం ఉంటే వెంటనే నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిషేధిత జాబితా నుంచి భూములు తొలగించే వరకు టీఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ప్రజలందరూ ఐక్యంగా ఈ అన్యాయాన్ని ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఈద్గా వద్ద అభివృద్ధి పనుల పరిశీలన

**ఆలేరు, మార్చి 10 ప్రభాత సూర్య :** ఆలేరు పట్టణంలోని ఈద్గా వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బీజని బాలమణి భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకుని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.పవిత్ర రంజాన్ మాసం నేపథ్యంలో ఈద్గా వద్ద ప్రార్థనలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అలాగే పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని ఈద్గా పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు వానరాసి మరియమ్మ మార్కు , మల్లెల సరిత శ్రీకాంత్, ,మైనార్టీ నాయకులు యండి గౌస్, యుండి రఫీ,యండి అజ్మత్ పాషా, నాభి,జావిద్, జెల్లి, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రంథాలయం ప్రారంభం

**1984-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రెండు లక్షల వ్యయంతో శ్రీ భక్త రామదాసు స్మారక గ్రంథాలయం ఏర్పాటు**





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984-89లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వారు చదువుకున్న పాఠశాల విద్యార్థుల కోసం శ్రీ భక్త రామదాసు స్మారక గ్రంథాల యాన్ని ఏర్పాటుచేసి ప్రారంభించారు.ఈ గ్రంథాలయాన్ని నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి పూర్వ విద్యార్థుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చలపతిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గోపగాని రమేష్ రిటైర్డ్ హెచ్ఎం రాజు లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, నేలకొండపల్లి ఎస్టివో మోదుగు వేలాద్రి హాజరై మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రకృతి వైద్యుడు కేవై రామచంద్రరావు మాట్లాడుతూ నేలకొండపల్లి హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 1984-89 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు పసందైన వంటకాలతో సహపక్తి భోజనాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో డ్యాన్సులతో అలరించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ గండికోట భాస్కర్ ఎంఈఓ చలపతిరావు హెచ్ఎం రమేష్ డాక్టర్ కేవై రామచంద్ర రావు రిటైర్డ్ హెడ్మాస్టర్ రాజు తెలుగు ఉపాధ్యాయురాలు ఝాన్సీ గణితం ఉపాధ్యాయుడు ప్రభాకర్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ గుప్తా పూర్వ విద్యార్థులు ములుగు రాఘవేంద్రరావు మల్లికార్జున శ్రీనివాసరావు పాపారావు రేలా నరసింహారెడ్డి వెంకటేశ్వర్లు ప్రమీల అరుణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వస్తల్ గురుకుల పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

## సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండానే సీబీ ఎస్ ఈ పేరుతో ప్రచారం చేస్తున్న శ్రీవాస్తల్ పాఠశాల

## పాఠశాలపై ఎలాంటి చర్యలు తీసుకొని నర్సాపూర్ ఎంఈఓ



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి10:** నర్సాపూర్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ వాస్తల్ గురుకుల పాఠశాల పై చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ ఎంఈఓ కార్యాలయంలో శ్రీ వాస్తల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సీబీఎస్ఈ పేరుతో అడ్మిషన్లు ఓపెన్ చేస్తూ విచ్చలవిడిగా ప్రచారం చేస్తున్న శ్రీ వస్తల్ గురుకుల గుర్తింపు రద్దు చేయాలి అలాగే గతంలో పలుమారులు ఎంఈఓకు పాఠశాలపై ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండానే, పర్మిషన్ ఉందంటూ బహిరంగంగా ప్రచారం చేస్తున్న శ్రీ వాస్తల్ గురుకుల పాఠశాల పై చర్యలు తీసుకోవాలని సీబీఎస్ఈ పర్మిషన్ రావాలన్న కనీసం రెండు సంవత్సరాలు స్కూల్ నడవాలి కానీ పెట్టిన మొదటి సంవత్సరంలోని సీబీఎస్సీ పర్మిషన్ ఉందని విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్న శ్రీ వాస్తల్ గురుకుల పాఠశాల యాజమాన్యం వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎంఈఓ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే శ్రీ వస్తల్ గురుకుల పాఠశాల పై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చెయ్యాలని ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కమిటీ సభ్యుడు గణేష్ , నర్సాపూర్ మండల కార్యదర్శి సంధ్య, సభ్యులు సంరీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



**నల్గొండ ప్రభాత సూర్య :** క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం అందరి సహాయ సహకారంతో ముందుకు సాగుతామని పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ కత్తి డేవిడ్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం తిప్పర్తి మండలం మల్లేపల్లి వారి గూడెం లోని బేతనియ బాప్టిస్ట్ చర్చ్ లో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నల్లగొండ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ అడ్వైజర్ ప్రీతి ప్రశాంత్ కుమార్ ఎలక్షన్ ఆఫీసర్ గా వ్యవహరించి నూతన జనరల్ బాడీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫాస్టర్స్ ఫెలోషి ప్ నల్లగొండ అధ్యక్షుడిగా కత్తి డేవిడ్ రాజ్, గౌరవ అధ్యక్షులుగా రెవరెండ్ డాక్టర్ యెషయ, జనరల్ సెక్రటరీగా రెవరెండ్ ఎస్.కె జాన్ బాబు, ఉపాధ్యక్షులుగా రెవరెండ్ ఎన్. గి డియన్, రెవరెండ్ పి సైమన్, రెవరన్ డాక్టర్ రాజ్ కుమార్, ట్రెజరర్ గా సిహెచ్ ఏసుదాసు,అసిస్టెంట్ ట్రెజరర్ గా సిహెచ్ జాన్, జాయింట్ సెక్రటరీగా రెవరెండ్ ఆర్ తిమెతి , సెక్రటరీగా వై. ఏసు రత్నం, మహిళా అధ్యక్షురాలుగా కే. సలోమియాగప్ప, జనరల్ సెక్రెటరీగా జోష్ణ పాల్ రాజ్, ట్రెజరర్ గా కే దిబొర, జాయింట్ సెక్రటరీగా ఎం కృపా జ్యోతి ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కత్తి డేవిడ్ రాజు మాట్లాడుతూ ఈ కమిటీ నాలుగు సంవత్సరాలు కొనసాగుతుందని క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఫాస్టర్స్ ఐక్యతను చాటి చెప్పడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఫాస్టర్స్ ఫెలోషిప్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి..

**ఆలేరు, మార్చి 10(ప్రభాత సూర్య):** రాజ్యసభ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మంగళ వారం రోజున హైదరాబాద్ సెక్రటేరియట్ లో నరేందర్ రెడ్డి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



## నూతన జాతీయ విద్యా విధానంపై

# కేవిన్ ఎం కళాశాలలో సెమినార్



**మిర్యాలగూడ, మార్చి 10:- (ప్రభాత సూర్య):** నూతన జాతీయ విద్యావిధానంతో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం అర్ధశాస్త్ర అధ్యాపకులు ప్రొఫెసర్ చిట్టెడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కెవిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్ధశాస్త్ర విభాగం డాక్టర్ గుమ్మడి నరేష్ ఆధ్వర్యంలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అచీవ్ మెంట్స్ అండ్ ఛాలెంజస్ అనే అంశం పైన ప్రొఫెసర్ కృష్ణారెడ్డి విస్తృత ఉపన్యాసాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా భారతదేశంలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయన్నారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విద్యార్థులకు మాతృభాషలోనే ప్రపంచ విషయాలను తెలుసుకునే విధంగా అనేక సంస్కరణలను తీసుకొస్తున్నారని, విద్యార్థులకు సబ్జెక్టు నాలెడ్జ్ తో పాటు ఉద్యోగాన్ని సంపాదించే విధంగా ఇంటెన్షిప్ ప్రోగ్రాముల ద్వారా అకడమిక్ ఇండస్ట్రీ విధానాన్ని అనుసరిస్తూ, మెరుగైన మానవ వనరులను తయారు చేసుకోవడానికి నూతన జాతీయ విద్యా విధానం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు దేశ యువత గుర్తించదగిన విషయం ఏమిటంటే విద్యా విధానంతో పాటు మేధోసంపత్తితో వ్యాపార నిర్వహణ ఏ విధంగా నిర్వహించాలనే విషయాల పైన ఎక్కువగా దృష్టి సారించాలని, గొప్ప గొప్ప వ్యక్తులు కొత్త పనులు చేయడం కాకుండా, చేసే సాధారణ పనులనే కొత్తగా చేసినట్లయితే విజయం సాధిస్తారని, వారే సమాజంలో గొప్ప వ్యక్తులుగా కీర్తించబడతారన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి కెవిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విచ్చేసి నూతన జాతీయ విద్యా విధానం అచీవ్మెంట్స్ ఛాలెంజెస్ అనే అంశంపైన విస్తృత ఉపన్యాసాన్ని ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక కెవిఎస్ఎం కళాశాల విద్యార్థులకు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో ఇంటెన్షిప్ అవకాశాలు కూడా కల్పించాలని ప్రొఫెసర్ కృష్ణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు నిర్వహించే కార్యక్రమాలకు కెవిఎస్ఎమ్. విద్యార్థులను కూడా ఎంపిక చేస్తామని, ఇంటెన్షిప్ అవకాశాలు కల్పిస్తామని ప్రొఫెసర్ కృష్ణారెడ్డి గుమ్మడి నరేష్ కు హామీ ఇచ్చారు. ఇందుకు ప్రొఫెసర్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ కెవిఎస్ఎమ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు వారితో మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ జరిగితే బాగుంటుందని, అందుకు అవకాశాలను చూడాలని ప్రొఫెసర్ కృష్ణారెడ్డిని కోరారు. అంతేకాక నూతన జాతీయ విద్యా విధానం సాధించిన విషయాలు, సమస్యలు అనే అంశంపైన అర్థశాస్త్ర విభాగం వారు కార్యక్రమాన్ని నిర్వహించడం నిజంగా అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ పి. నాగరాజు, సీనియర్ అద్యాపకులు వెంకటరమణ, డాక్టర్ పి.రవీందర్, డాక్టర్ శివకృష్ణ, మ్యాథమెటిక్స్ అధ్యాపకులు నాగరేఖా రాణి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నబిట్టను అమ్ముకున్న దంపతులు

## కామారెడ్డికి చెందిన దంపతుల కొనుగోలు

## ఆరా తీయడంతో వెలుగులోకి అమ్మకం వ్యవహారం

మెదక్,మార్చి10: జిల్లాలో దారుణం జరిగింది. డబ్బుల కోసం పుట్టిన వారం రోజులకే కన్న కొడుకును తల్లిదండ్రులు అమ్ముకున్నారు. హవేలీఘనాపూర్ మండలం లింగసానిపల్లి తండాకు చెందిన ఓ గిరిజన మహిళ గత నెల 10వ తేదీన పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే డబ్బులు అవసరం కావడంతో వారం రోజులకే ఆ బిడ్డను కామారెడ్డి జిల్లాక చెందిన దంపతులకు అమ్మేశారు. అయితే, అంగన్‌వాడీ కేంద్రం నుంచి గుడ్లు, ఆహారం తీసుకోవడానికి గిరిజన మహిళ వెళ్లకపోవడంతో ఆరా తీసేందుకు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు వారింటికి వెళ్లింది. అయితే ఇంటికి తాళం వేసి ఉండటంతో అనుమానం వచ్చి ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన ఐసీడీఎస్ అధికారులు.. సదరు గిరిజన దంపతులను వేరే గ్రామంలో గుర్తించారు. వారిని పట్టుకుని బిడ్డ ఏదని ప్రశ్నించగా.. కామారెడ్డికి చెందిన దంపతులకు బిడ్డను రూ.1.7 లక్షలకు అమ్మేసినట్లు వెల్లడించారు. దీంతో వారిని తీసుకెళ్లి హవేలీఘనాపూర్ పోలీసులకు అప్పగించారు.

# మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు

## ఉద్యమ ప్రస్తానంలో కీలక ఘట్టం :కెటిఆర్ ట్వీట్



హైదరాబాద్,మార్చి10 : స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు ఉద్యమ ప్రస్థానం ఉవ్వెత్తున ఎగిసిందని, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన కీలక ఘట్టాల్లో మిలియన్ మార్చ్ ఒకటని ఆయన పేర్కొన్నారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్‌లు, ఇనుపకంచెలు ఇవేవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. లక్షల గొంతుకలు తెలంగాణ రాష్ట్రం కోసం ట్యాంక్‌బండ్‌పై నినదించిన అద్భుత పోరాట రూపానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ అంటూ తన పోస్టును ముగించారు. ఈ పోస్టుకు మిలియన్ మార్చి నాటి కొన్ని ఫొటోలను షేర్ చేశారు. కింది పోస్టులో ఆ ఫొటోలను మీరూ చూడవచ్చు..



# ఘనంగా సీనియర్ విలేకరి నాగేష్ యాదవ్ జన్మదిన వేడుకలు...



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చ్10:**సంగారెడ్డి జిల్లా హత్నూర మండల విలేకరి కొమురగోళ్ళ నాగేష్ యాదవ్ జన్మదిన వేడుకలు మంగళ వారం కాసాల సర్పంచి కోటంల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా కాసాల సర్పంచి కోటంల వెంకటేష్ తోపాటు నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గ్రామ సర్పంచి గుండె శివకుమార్, హత్నూర ప్రెస్ క్లబ్ సభ్యులు కేకు కట్ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరి కొమురగోళ్ళ నాగేష్ యాదవ్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా తనకు పార్టీలకతీతంగా వచ్చి జన్మదిన వేడుకలు జరపడం చాలా సంతోషకరమన్నారు. తన జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణా గౌడ్, సక్రు నాయక్,నందిగామ రాజు, వరిగుంతం శంకర్,బక్క రవి,కరీం,రామస్వామి,రాజు,పరమేశుల కృష్ణ,రాజీ పేట మహిపాల్, వి.శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనకు

# ఎల్బీనగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భారీ విరాళం

**గండిపేట్ : ప్రభాత సూర్య:** పద్మశాలి ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమ ధీశాలి, స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారకార్థం కొత్తపేట చౌరస్తాలో ఏర్పాటు చేయనున్న 27 అడుగుల భారీ కాంస్య విగ్రహ ప్రతిష్టాపన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మహత్తర కార్యానికి పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున అండగా నిలుస్తున్నారు.?ఈ విగ్రహ ప్రతిష్టాపన కోసం ఎల్బీనగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ తమ వంతు బాధ్యతగా భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ట్రస్ట్ ప్రతినిధి శ్రీ సంకూరి జయప్రకాష్ అన్న గారి ఆధ్వర్యంలో రూ. 1,01,116/- (లక్ష వెయ్యి నూట పదహారు రూపాయల) విరాళాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ... తెలంగాణ సమాజానికి, పద్మశాలి కులానికి బాపూజీ గారు చేసిన సేవలు చిరస్మరణీయం. కొత్తపేట చౌరస్తాలో వారి 27 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించడం మనందరికీ గర్వకారణం. ఈ విగ్రహం రాబోయే తరాలకు ఆయన ఆశయాలను గుర్తు చేస్తుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో



ఎల్బీనగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక పద్మశాలి సంఘం నాయకులు మరియు బాపూజీ విగ్రహ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. బాపూజీ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.



# ఆ రోజే థియేటర్స్‌లో ఆల్ఫా

ఆలియా భట్, శార్వరీ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ 'ఆల్ఫా'. అనిల్ కపూర్, బాబీ డియోల్ ప్రధాన పాత్రల్లో నటించారు. 'ది రైల్వేమెన్' ఫేమ్ శివ్ రైవల్ దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా నిర్మించారు. వైఆర్‌ఎఫ్ (యశ్ రాజ్ ఫిల్మ్స్) స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన సినిమా ఇది. ఈ చిత్రంలో ఆలియా, శార్వరీ స్పై రోల్స్‌లో నటించారు. 'ఆల్ఫా' చిత్రాన్ని తొలుత గత ఏడాది డిసెంబరులో రిలీజ్ చేయాలనుకున్నారు మేకర్స్. ఆ తర్వాత ఈ ఏడాది ఏప్రిల్‌లో రిలీజ్‌కు ప్లాన్ చేశారు. కానీ ఈ చిత్రం రిలీజ్‌ను మరోసారి వాయిదా వేస్తున్నట్లుగా వెల్లడించి, ఈ సినిమాను ఈ ఏడాది జూలై 10న రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 'యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థలో ఆలియా చేసిన తొలి సినిమా ఇది. పూర్తి స్థాయి ఉమెన్ సెంట్రిక్ యాక్షన్ సినిమా. ఆలియా, శార్వరీల యాక్షన్ సీక్వెన్స్‌లు ఆడియన్స్‌ను అలరిస్తాయి" అని యూనిట్ పేర్కొంది.





# టాలీవుడ్‌లోకి హాలీవుడ్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ

## అన్నపూర్ణలో ప్రారంభించిన దర్శకధీరుడు జక్కన్న

తెలుగు సినీ ఇండస్ట్రీలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కడానికి సిద్ధమైంది. ఇప్పటికే పాన్‌ఇండియా సినిమాలతో దూసుకెళ్తున్న తెలుగు సినీ పరిశ్రమలో టెక్నాలజీపరంగా సరికొత్త అడుగుపడింది. 'అవతార్' సహా ఎన్నో హాలీవుడ్ సినిమాలను మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సాయంతో తీస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ తెలుగు మేకర్స్ ఈ సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఎంఅండ్‌ఎం క్యాప్ ల్యాబ్‌ను బుధవారం ఆవిష్కరించారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా రూపొందిస్తున్న 'వారణాసి'లోని కీలక సన్నివేశాలను అక్కడ తీసినట్లు తెలిపారు. అన్నపూర్ణా స్టూడియోస్, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా ఈ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చాయి. గతంలో అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా ప్రాసెస్' సౌకర్యాన్ని రాజమౌళి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియో కూడా ఆయన చేతుల మీదుగానే ప్రారంభమైంది. ఈ సందర్భంగా జక్కన్న మాట్లాడుతూ.. అంతర్జాతీయ సినీ నిర్మాణ సంస్థలకు భారత్ నుంచే అత్యుత్తమ సాంకేతిక నిపుణులు వెళ్తున్నారు. అయితే, ఆ అధునాతన సౌకర్యాలు మాత్రం మనకు ఉండటం లేదు. 'బాహుబలి', 'ఈగ' వంటి సినిమాలు తీస్తున్నప్పుడు మనకు గనుక మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సౌకర్య ఉంటే ఇంకా ఉత్తమంగా ఎలా చేయొచ్చా? అనుకునేవాడిని. ఇప్పుడు ఇది మనకు అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ ఫిల్మ్‌మేకర్స్ ఆలోచనాధోరణి అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియోలను నేను సందర్శించా. ఏ అండ్ ఎం అద్భుతంగా టెక్నాలజీని అందిస్తోంది. ఇప్పటికే 'వారణాసి' కోసం ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని కీలక సన్నివేశాలను తీశా. అవి అద్భుతంగా వచ్చాయని రాజమౌళి అన్నారు.

# తమిళ మూవీలో వైష్ణవి చైతన్య

తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.





# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి.

# కొత్త తిరుపతిని చూస్తారు: దర్శకుడు అజయ్ భూపతి

'ఆర్‌ఎక్స్ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు అజయ్. ఈ సినిమా ద్వారా ప్రపంచానికి తెలిసిన ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలోని మరో కోణాన్ని, ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త పార్శ్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మీరు ఇప్పటివరకు చూడని తిరుపతిని చూపిస్తాను.. సిద్ధంగా ఉండండి' అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ద్వారా సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని టాలీవుడ్‌కు హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఆయన సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్టును వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ మరియు సి.కె. పిక్చర్స్ వంటి దిగ్గజ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తిరుపతి నేపథ్యంలో అజయ్ భూపతి శైలిలో ఎంత 'రా' అండ్ 'రస్టిక్'గా ఉండబోతుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.